:: **“ సుందరకాండ పఠనం ”** - కార్యక్రమ ప్రారంభంలో ... :: (22.07.2021)

రచన : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు - గానం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్

**01.** పల్లవి : పదియారు వన్నెల బంగారు కాంతుల తోడ ।
పొదలిన కలశాపుర హనుమంతుఁడు ॥ ॥ పదియారు ॥

**02.** చరణం : యెడమచేతఁ బట్టె ఇదివో పండ్లగొల ।
కుడిచేత రాకాసి గుంపుల గొట్టె ।
తొడిఁబడ నూరుపులతోఁ తూరుపు మొగమైనాఁడు ।
పొడవైన కలశాపుర హనుమంతుఁడు ॥ ॥ పదియారు ॥

**03.** చరణం : తొక్కి అక్షకుమారునిఁ దుంచి యడగాళ సంది ।
నిక్కించెను తోఁక యెత్తి నింగి మోవను ।
చుక్కలు మోవఁ పెరిగి సుతు వద్ద వేదాలు ।
పుక్కిటఁ బెట్టెఁ కలశాపుర హనుమంతుఁడు ॥ ॥ పదియారు ॥

**04.** చరణం : గట్టి దివ్యాంబరముతో కవచ కుండలాలతో ।
పట్టపు శ్రీ వేంకటేశు బంటు తానాయ ।
అట్టె వాయువునకు అంజని దేవికిని ।
పుట్టినాడు కలశాపుర హనుమంతుఁడు ॥ ॥ పదియారు ॥

\- - -